క్లుప్తంగా

కంప్యూటర్ సబ్జెక్ట్ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సబ్జెక్ట్ బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ (1) కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 28న ఉదయం అర్హత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూ, డెమో క్లాస్ కోసం హాజరు కావాలని పేర్కొన్నారు.

సీపీని కలిసిన ఇన్‌స్పెక్టర్లు



వరంగల్ క్రైం: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన ముగ్గురు ఎస్సైలు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను మర్యాదపూరంగా కలిశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్సై పి.రవీందర్, జఫర్‌గఢ్ ఎస్సై బి.శంకర్, ఐటీ కోర్ ఎస్సై ఎస్.చంద్రమోహన్‌లు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందగా వారి భుజాలపై నక్షత్ర చిహ్నాన్ని సీపీ ఏర్పాటు చేశారు. హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరిన జి.సీతారెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అలాగే, రామగుండం కమిషనరేట్ నుంచి బదిలీపై వరంగల్ కమిషనరేట్‌కు వచ్చిన టి.శ్రీధర్.. సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

సీఐ దేవేందర్ దంపతుల పూజలు

హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయాన్ని సీఐ డీ.దేవేందర్ దంపతులు సోమవారం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై నుంచి ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నట్లు దేవేందర్ తెలిపారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

మడికొండ: కాజీపేట మండలం మడికొండ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా జక్కుల రాజబాబు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం, ఇన్‌స్పెక్టర్ వేణును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పోగొట్టుకున్న డైరీ అందజేత



కాజీపేట: విధి నిర్వహణకు సంబంధించిన డైరీని సీఐఎస్ఎఫ్ ఎస్సై రాజేష్ కుమార్‌కు ఎస్సై రవికుమార్ కాజీపేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం సాయంత్రం అందజేశారు. గత శనివారం సికింద్రాబాద్ నుంచి మణుగూరుకు రైలు ప్రయాణం చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు సీఐఎస్ఎఫ్ ఎస్సై బ్యాగును అపహరించారు. ఆయనకు సంబంధించిన వస్తువులు కాజీపేట పరిసర ప్రాంతాల్లో పడిఉండగా స్థానికులు గుర్తించి పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. డైరీలో ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా ఆ ఎస్సైని పిలిపించి అందించారు.

అదనపు కలెక్టర్‌కు అభినందన


హన్మకొండ అర్బన్: జిల్లా అదనపు కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌జీని కలెక్టరేట్‌లో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, జిల్లా పాలకవర్గ సభ్యుడు పుల్లూరి వేణుగోపాల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం, మెమెంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వోపాస్ సభ్యుల సన్మానం



హన్మకొండ కల్చరల్: వరంగల్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేసి పదోన్నతిపై హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మహేందర్‌జీని వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అభ్యుదయ సంఘం (వోపాస్) సభ్యులు సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వోపాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దోజు విద్యాసాగర్, కార్యదర్శి డాక్టర్ తొగటి గురుబ్రహ్మం, ప్రచార కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సదానందాచారి, సభ్యులు నర్సింహచారి, డాక్టర్ రమేష్‌బాబు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఈద్గాల అభివృద్ధికి సహకరించాలి



కరీమాబాద్: వరంగల్ నియోజకవర్గ పరిధిలోని ఈద్గాలు, మసీదులు, ఖబర స్థానల అభివృద్ధికి సహకరించాలని ముస్లిం వెల్ఫేర్ కమ్యూనిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సాదిక్ కోరారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉమర్ జలీల్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తదితరులు ఉన్నారు.

‘మణిపూర్’ బాధ్యులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న డీటీఎఫ్ బాధ్యులు



హన్మకొండ: ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు, కార్యకర్తలు



హసన్‌పర్తి: శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు



కాజీపేట చౌరస్తాలో నిరసనగా ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

విద్యారణ్యపురి: మణిపూర్ రాష్ట్ర మహిళలపై జరుగుతున్న పైశాచిక అత్యాచారాలు, మారణకాండకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆటుకుల శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు డీటీఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు సోమవారం సాయంత్రం నగరంలోని అంబేడ్కర్ కూడలిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చైతన్య మహిళా సంఘం నాయకురాలు ఎస్.అనిత, అధ్యాపక జ్వాల సంపాదకవర్గ సభ్యులు పీ.సుదర్శన్‌రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శనం, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మణిపూర్ హింసకు మోదీదే బాధ్యత

హన్మకొండ: మణిపూర్ రాష్ట్రంలో తలెత్తిన హింసకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బాధ్యత వహించాలని కుల వివక్ష నిర్మూళన సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. మణిపూర్ ఘటనకు నిరసనగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, సభ్యులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో పాస్టర్ల శాంతి ర్యాలీ

హసన్‌పర్తి: మణిపూర్‌లో క్రైస్తవులు, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను నిరసిస్తూ పాస్టర్ల ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పుట్ట రవిమాదిగ పాస్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జి.షాలోమ్‌కుమార్ పాల్, కార్యదర్శి కె.నాథన్ కిరణ్, చైర్మన్ యేసన్న, వైస్ చైర్మన్ రవిపాల్, గౌరవ అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు. అలాగే, డీటీఎఫ్, కాంగ్రెస్ సంయుక్త ఆధ్వర్యంలో దేవన్నపేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

కాజీపేటలో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

కాజీపేట: మణిపూర్ ఘటనను నిరసిస్తూ కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. కడిపికొండ క్రాస్ రోడ్డు నుంచి కాజీపేట చౌరస్తా వరకు భారీ ర్యాలీ తీశారు.

మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను నగర వ్యాప్తంగా పార్టీ నాయకులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. - సాక్షి నెట్‌వర్క్



హనుమకొండ కనకదుర్గ కాలనీలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న కుడా మాజీ చైర్మన్ యాదవరెడ్డి



వరంగల్ చౌరస్తాలో టమాటాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేత రాజనాల శ్రీహరి

మొక్కలతో ఆరోగ్యకరమైన వాతావరణం



మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే, మేయర్

వరంగల్: మొక్కలను విరివిరిగా నాటడం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రేటర్ పరిధిలోని 14వ డివిజన్ సుందరయ్యనగర్‌లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్లమ్ ఏరియాలో పార్కు నిర్మాణానికి చొరవ తీసుకొని మొక్కలు నాటినట్లు చెప్పారు. కార్పొరేటర్లు సులోచన, షీబారాణి, సారయ్య, అనిల్‌కుమార్, నాయకులు ముడుసు నర్సింహ, పత్రి సుభాష్, సలీం, ఆర్ఎఫ్ఓ పాపయ్య, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సీహెచ్ఓ జ్ఞానేశ్వర్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులు నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న డీసీపీ బారి

వరంగల్ క్రైం: మద్యం షాపుల యజమానులు నిబంధనలు పాటిస్తూ దుకాణాలు నిర్వహించాలని సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ.బారి సూచించారు. కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ సెంట్రల్ జోన్ పరిధిలోని మద్యం దుకాణ వ్యాపారస్తులతో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరూ మద్యం తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చే వారి వాహనాలను సరైన క్రమంలో పార్కింగ్ చేయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఏసీపీలు కిషన్, కిరణ్‌కుమార్, డేవిడ్ రాజు, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

న్యాయవాది శివప్రసాద్‌కు నివాళి

వరంగల్ లీగల్: గుండెపోటుతో హఠాన్మరణం చెందిన న్యాయవాది గూడురు శివప్రసాద్‌కు జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. హనుమకొండకు చెందిన శివప్రసాద్.. 2008వ సంవత్సరం నుంచి న్యాయవాదిగా కొనసాగారు. కాగా, రాష్ట్ర ప్రజాళిక సంఘం ఉపాధ్యక్షుడు, న్యాయవాది బోయినపల్లి వినోద్‌కుమార్ నివాళులర్పించగా, శివప్రసాద్ మృతికి సంతాపంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్లు సంతాప సభలు నిర్వహించి సోమవారం విధులకు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌మోహన్, యాకస్వామితో పాటు కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగుల వినూత్న నిరసన



కేటీఆర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ ఉద్యోగులు

హసన్‌పర్తి: గ్రామ పంచాయతీ ఉద్యోగులు సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్ చిత్రపటానికి వినతి పత్రం అందించారు. తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతళ్ల సదానందం మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ 19 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా ఇన్‌చార్జ్ తగరం శివ, మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షుడు కుకట్ల కుమార్, రేణుక, సునీత, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



కాజీపేట: కాజీపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని 350 మంది విద్యార్థులకు మామిడాల వేదవ్యాస్ మిత్ర బృందం టై, బెల్టులను సోమవారం పంపిణీ చేసింది. 10వ తరగతి విద్యార్థులకు బూట్లతో పాటు సాక్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మామిడాల రాజేంద్రం, నితిన్ వ్యాస్, శ్రీహర్ష, నరేష్, రతన్‌బాబు, పవన్‌కుమార్, లక్ష్మి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఆజంజాహి మిల్స్ కార్మికులను ఆదుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

నయీంనగర్: ఆజంజాహి మిల్లు కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన 200గజాల ఇంటి స్థలాలను ఇవ్వాలని ఆజంజాహి మిల్స్ వీఆర్ఎస్ కార్మికుల సంఘం అధ్యక్షుడు కుడికాల కుమారస్వామి ప్రభుత్వాన్ని వేడుకున్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత హైకోర్టు ఉత్తర్వుల మేరకు మొదట 134 మందికి, ఈఏడాది మే, జూన్‌లలో 318మందికి 200 గజాల చొప్పున స్థలం ఇచ్చారని తెలిపారు. మిగతా వారందరూ చనిపోయారని 318 మంది స్థలాలు తీసుకున్నారని వాపోయారు. అయితే, ఇంకా 150 మంది మిల్లు వీఆర్ఎస్ కార్మికులు బతికే ఉన్నారని వివరించారు.

వీఆర్ఎస్ కార్మికులకు ఇళ్ల స్థలాలివ్వాలి

కరీమాబాద్: ఆజంజాహి మిల్స్‌లో పనిచేసిన వీఆర్ఎస్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సంఘం బాధ్యులు కోరారు. ఈమేరకు వరంగల్ ఆర్డీఓ వాసు చంద్రకు సోమవారం వినతిపత్రం అందజేశారు..

వేయిస్తంభాల దేవాలయంలో పూజలు



భజనలు చేస్తున్న తత్సంగ్ సమితి సభ్యులు

హన్మకొండ కల్చరల్: రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో శ్రీహరి తత్సంగ్ సమితి హిందూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, భజనలు జరిగాయి. దేవాలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అర్చకులు రుద్రాభిషేకాలు, సామూహిక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నాట్య మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హిందూ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రముఖ్ ఆర్.బ్రహ్మానందం సమితి సభ్యులు పాల్గొని ఢమరుక వాయిద్యాలతో దేశభక్తి గేయాలు, భక్తిగీతాలు ఆలపించి భజనలు చేశారు. సమితి సభ్యులు వెంకటయ్య, అంజప్ప, నర్సింహులు, గంగయ్య, కవిత, లావణ్య పాల్గొన్నారు.

ప్రతీ జీపీకి కొత్త భవనం



పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలంలోని 15 పంచాయతీలకు కొత్త భవనాలు మంజూరయ్యాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో చింతగట్టు క్యాంప్ సమీపంలోని కేఎల్ఎన్ గార్డెన్‌లో సోమవారం రాత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హసన్‌పర్తి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు బండి రజనీకుమార్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమితారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



సీఎం కటౌట్‌కు క్షీరాభిషేకం చేస్తున్న జబ్బార్

ఖిలా వరంగల్: ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఖిలా వరంగల్ ఈద్గా ప్రతినిధి, తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ ఎంఏ.జబ్బార్ అన్నారు. ప్రతీ పేద ముస్లిం, మైనార్టీలకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం ప్రకటించిన సందర్భంగా నగర ముస్లిం, మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ వరంగల్ ఫోర్ట్‌రోడ్డు శాకరాశికుంట కాలనీలో సీఎం కేసీఆర్ కటౌట్‌కు సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ ముస్లింలకు ప్రభుత్వం ప్రత్యేక రిజర్వేషన్ ప్రకటించడమే కాకుండా వారి అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎండీ.దస్తగిరి, ఎండీ.హుస్సేన్, సయ్యద్ వాహిద్, అజం, ఇబ్రహీం, జానీమియా, సాదిక్, సబ్బీర్, యాకూబ్, దస్తగిరి, అక్రం, సుమీర్, మనోహర్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

రేపు కార్గిల్ విజయ్ దివస్

నయీంనగర్: యువత దేశభక్తిని పెంచుకొని ప్రజారక్షణలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ మాచర్ల భిక్షపతి పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లను స్మరించుకునేందుకు ఈనెల 26న సుబేదారి నుంచి హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం పబ్లిక్ గార్డెన్ ఆవరణలో కొవ్వొత్తుల ర్యాలీ, దేశభక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సహృదయ నూతన కార్యవర్గం ఎన్నిక

హన్మకొండ కల్చరల్: వరంగల్ సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ 2023 -24 సంవత్సరానికి నూతన కార్యవర్గం సభ్యుల ఎన్నిక సోమవారం జరిగింది. హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులుగా ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజామనోహర బాబు, కార్యదర్శిగా కుందావఝల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా న్యాలకొండ భాస్కర్‌రావు, డాక్టర్ ఎన్వీఎన్.చారి, బీ.పురుషోత్తమరావు, సాంస్కృతిక కార్యదర్శిగా వనం లక్ష్మీకాంతారావు, సాహిత్య కార్యదర్శిగా మల్యాల మనోహరరావు, కోశాధికారిగా డాక్టర్ ఎం.రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు టీ.లక్ష్మణరావు, డీవీ.శేషాచార్య, కళారాజేశ్వర రావు, మలినేని కృష్ణ, జూలూరు నాగరాజు, ఎల్.వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంస్థ సలహాదారులుగా డాక్టర్ నరసింహరావు, డాక్టర్ కేఎల్వీ.ప్రసాద్ వ్యవహరిస్తారు.

కాజీపేట మండల రెడ్డి సంఘం ఎన్నిక

కాజీపేట అర్బన్: కాజీపేట మండల రెడ్డి సంఘం కమిటీని కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని ఏజీఆర్ గార్డెన్స్‌లో సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తొట్‌రెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్లాడి సంతోష్‌రెడ్డి, పుల్యాల యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంగుల రాజిరెడ్డి, కోశాధికారిగా వరంగంటి రజనీకర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా దోమ రాజేందర్‌రెడ్డి, ఆవాల నరోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కట్ట మహేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా తొట్‌రెడ్డి రమేష్‌రెడ్డి, ఊకంటి వనంరెడ్డిని ఎన్నుకున్నారు.

రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

కేయూ క్యాంపస్: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో కాంట్రాక్టు లెక్చరర్‌గా గత 20ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న మధుమోహన్‌లాల్.. ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతిచెందారని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రావు తెలిపారు. ఈమేరకు బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం మధుమోహన్‌లాల్ సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకులు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, చిర్ర రాజు, మామిడి లింగయ్య, మాదాసి కనకయ్య, నాగయ్య, సతీష్‌కుమార్, కర్రె సదాశివ్, రహమాన్, ఉషారాణి, సునీత, శ్రీలత సురేష్, లైబ్రేరియన్ నరసయ్య పాల్గొన్నారు.

కేయూ కాంట్రాక్టు లెక్చరర్ల ధర్నా

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో 13 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. కేయూలోని పరిపాలన భవనం వద్ద సోమవారం ధర్నా చేశారు. జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ జేఏసీ కోచైర్మన్ చందులాల్, కేయూ జనరల్ సెక్రటరీ ఆర్డీ.ప్రసాద్, బాధ్యులు మంజుల, ఫాతిమా, సీలిమ, ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు, శ్రీధర్‌రావు, చంద్రశేఖర్, మధుకర్ రావు, శశిధర్, రాజేష్‌రెడ్డి, శ్రీనివాస్, బ్రహ్మం, జేత్య, నర్సింహరావు పాల్గొన్నారు.

పేద కళాకారులకు పింఛన్ మంజూరు చేయాలి

హన్మకొండ కల్చరల్: తెలంగాణలో థియేటర్ అవార్డులు ప్రకటించి, నాటక పోటీలు నిర్వహించాలని, పేద కళాకారులకు పింఛన్ మంజూరు చేసి నెలనెలా అందేలా చూడాలని, నాటక సమాజాలకు ఆర్థిక సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య సభ్యులు కోరారు. ఈమేరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డీ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణను సమాఖ్య సభ్యులు సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

ఖిలా వరంగల్: వారసత్వంగా వచ్చిన తమ భూమిని కబ్జా చేసి విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని భూ బాధితుడు తంగెళ్లపెల్లి కిషన్‌చారి సోమవారం తెలిపారు. భూ కబ్జాపై మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో రెండుసార్లు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసినా ఫలితం లేదని వాపోయారు.

వరల్డ్ ఐవీఎఫ్ డే

వరంగల్: వరల్డ్ ఐవీఎఫ్ డేను పురస్కరించుకుని ఎల్బీనగర్‌లోని వరంగల్ హాస్పిటల్‌లోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌లో ‘ఆస్క్ ఒయాసిస్ ఫెర్టిలిటీ’ పేరుతో ఏఐ - ఆధారితమైన ప్లాట్‌ఫాంను ఒయాసిస్ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, డాక్టర్ జలగం కావ్యరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతానలేమి సమస్యల పరిష్కారానికి ఆస్క్ ఒయాసిస్ ఫెర్టిలిటీ దంపతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

‘విశ్వరూప మహాసభ’ను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిమాదిగ

కేయూ క్యాంపస్: ఆగస్టు రెండో వారంలో చేపట్టబోయే చలో హైదరాబాద్ - మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో ఎంఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ వడ్డెపల్లి మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తిరుపతి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్రం.. ఇంతవరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ నాయకులు చెరుపల్లి హరీశ్, రొడ్డ రాంబాబు, నిశాంత్, ప్రశాంత్, ఇనుముల పూర్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గణేష్‌నగర్‌లోని సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యే రమేష్‌ను కలిసిన కాలనీవాసులు

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ గణేష్‌నగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో అంతర్గత రోడ్లు, సైడ్ కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. కాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు. అలాగే, గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ ప్రావీణ్య, మేయర్ గుండు సుధారాణికి వినతి పత్రాలు అందజేసినట్లు వారు వివరించారు.

‘ఇండియన్ బుక్ రికార్డు’ గ్రహీతకు అభినందన



చిన్నారికి అవార్డు అందిస్తున్న కలెక్టర్

హన్మకొండ: ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని వి.సార్నిక చోటు సాధించింది. 3వ తరగతి చదువుతున్న వి.సార్నిక 118 రసాయన మూలకాలను (నేమ్ ఆఫ్ ది ఎలిమెంట్స్) 2 నిమిషాల 30 సెకన్లలో చెప్పి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకుంది. హనుమకొండ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో చిన్నారి సార్నికకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును కలెక్టర్ సిక్తా పట్నాయక్ అందించి అభినందించారు.